సూర్యోదయం

పణతుల రామచంద్రయ్య

సూర్యం దగ్గర్నుంచీ వచ్చిన జాబు చూసి హడలి పోయ్యాను. "వీణ్ణి పాతి పెట్టా! వీ డెక్కడ దాపరించాడు, ఏలి నాటిశని!" అనుకున్నాను. నేనిక్కడయినా సిమితంగా వుండటం వీడి కిష్టం లేదు కాబోలు! అసలిక్కడికి వచ్చేముందు వీడికి జాబు రాయటం నాదే తప్పయింది...

కృష్ణమూర్తి వస్తూండటం చూసి జాబు మడిచి జేబులో పెట్టుకున్నాను.

* * *

కృష్ణమూర్తికీ, నాకూ యాదృచ్ఛికంగా మైత్రి ఏర్పడ్డది. అదీ ఇరవై రోజుల క్రిందట. అప్పుడు వా_లేరులో జరిగిన సాహిత్యసభకు నేనూ ఒక రచయితగా ఆహ్వానంపొంది హాజరయ్యాను. అప్పుడే కృష్ణమూర్తి కలిశాడు. ఇద్దరం ఒకరి నొకరం పలకరించుకున్నాము. 'నేను ఫలానా' అంటే 'నేను ఫలానా' అని సమాధానించుకున్నాము. అదే మా స్నేహానికి నాంది. ఆ సభలో కృష్ణమూర్తి చదివిన రచన బాగుందని నేనూ నేను చదివిన రచన బాగున్న'దని కృష్ణమూర్తి పరస్పరం సర్టిఫికేట్లిచ్చుకున్నాము.

ఆ తరవాత కృష్ణమూర్తి రెండుసార్లు రాజమండ్రికి వచ్చాడు, ఈ ఇరవై రోజుల్లోనూ. ఆ రెండుసార్లూ మా యింట్లోనే గడిపాడు. మా ఆత్మీయత పెరిగింది. యాదృచ్ఛికంగా కలిగిన పరిచయం ఇరవై రోజుల్లో ఇంత గాఢమైత్రిగా మారుతుందని మేమనుకోలేదు. కృష్ణమూర్తి ఆహ్వానాన్ని పురస్కరించుకుని నాలుగు రోజులనాడు ఇక్కడికి వొచ్చాను నేను.

కృష్ణమూర్తి కుటుంబమంతా నన్నెంతో ఆదరించింది. అందరూ నన్ను దగర బంధువుకన్నా ఎక్కువగా గౌరవించారు. చాలా పెద్దకుటుంబం కృష్ణమూర్తిది. వృద్ధులయిన తల్లిదండ్రులూ, ఉద్యోగులయిన అన్నలూ, చదువుకుంటున్న తమ్ముళ్ళూ, చెల్లెళ్ళూ— నిత్యమూ నిండుగా కలకలలాడే యిల్లు. ఒక చెల్లెలుకు నెలకిందటే పెళ్లయిందట.

ఈ నాలుగు రోజులూ ఇక్కడ స్వంత ఇంట్లోలాగానే గడిపాను. ఇప్పుడు సూర్యం దగ్గర్నుంచీ వచ్చిన జాబు నాలో తుపాను లేపింది.

* * *

సూర్యం చిన్నతనంనుంచీ నాకు ప్రాణ మిత్రుడు. ప్రాణమిత్రుడి దగ్గర్నుంచీ వచ్చిన ఉత్తరము మనస్సులో యింత తుపాను లేపవలసిన అవసరము లేదు. కాని చిక్కేమిటంటే, సూర్యం అందరిలాంటివాడు కాదు. రసికుడు. కన్నుగీటే తత్వం వుంది. అందులోనూ ఈ తత్వాన్ని అడ్డమైన చోటల్లా చూపిస్తాడు.

వీడి యీ రసికత్వం చదువుకునే రోజుల్లో అస్మదాదులకు బాగా అనుభవం. "పల్లెటూరునుంచీ ఇంతదూరం పట్నవాసం వొచ్చింది, నానా చెత్తవేషాలూ వెయ్యటానికొక్కాదురా బాబూ! మన మానాన మనం ఉందాం," అని నేనంటే, "అలా ఏడుస్తావేరా తేభ్యం! నీ ప్రాణానికేం భయం లేదులే" అనేవాడు సూర్యం, నా భుజం తడుతూ. నాకూ, ఇతర రూం మేట్సుకూ వీడి వాలకం "పిల్లికి చెలగాటం, ఎలుకకు ప్రాణ సంకటం"లా వుండేది. మేము వుంటున్నది సంసారుల మధ్యన ఓ గదిలో. ఈ సూర్యారాయ వతంసుడి రసికత్వం ఫలితంగా మా పెట్టే బేడా ఏ క్షణాన రోడ్డుమీద వుంటాయోనని మేం ప్రతిక్షణమూ హడిలి పోతుండేవాళ్లం.

చదువుకున్నన్నాళ్ళూ వీడిదే వరస. ఆ తరవాతా ఇంతే. నేనూ, వీడూ యిద్దరమూ తెనాలి హైస్కూల్లో తాత్కాలికంగా పని చేస్తున్నప్పుడు జరిగిన సంఘటన నా జీవితంలో మర్చిపోలేను. ఎవరో ఆచార్లుగారి అండాళమ్మ—చాలారోజులుగా పుట్టింట్లో వుంటట. కారణమేమిటో కనుక్కునేంత వరకూ వీడికి మెతుకు నోట్లోకిపోలేదు. తరువాత ఓరోజు వెళ్లి కనుక్కున్నాడు. అంతవరకే వాడెరుగును పాపం! ఆరాత్రే ఆమె తాలూకు బంధువులు పదిమంది రూం మీదికి వచ్చి నన్ను స్తోత్రం చేస్తుంటే, వీధివీధంతా పోగై ఈదృశ్యం చూసి ఆనందిస్తుంటే, వాళ్లొచ్చిన గంటన్నరసేపటికి ఏమీ ఎరగని అమాయకుడల్లే లేచి కూచున్నాడు. ఆ రాత్రంతా ఆ మనుషులతో చేరి రోడ్డు సేవ చెయ్యవలసివచ్చింది నేను, వీడితో కలిసి వున్న నేరానికి.

అప్పట్నుంచీ, సూర్యంతో కలిసి వున్నప్పుడల్లా నాకు మనస్సులో బెరుగ్గానే వుంటుంది. వీణ్ని సరసన వుంచుకోవటమంటే తేలును జేబులో దాచుకున్నట్టు.

వీడిప్పుడు వస్తానని రాశాడు. ఇలాంటి విక్షేపరాయుడు నాకోసమని ఇలాంటిగౌరవనీయమయిన ఇంటకి వస్తున్నాడంటే, నాకు భయం వేసింది. వీణ్ని నమ్మవుండటంఎలాగ? ఇకనుంచీ మిత్రుడు కృష్ణమూర్తితో కులాసాగా కాలం గడపటంపోయి, వీడికి సి. ఐ. డి, గా అఘోరిస్తూవుండాలి కాబోలు!

ఆసలు తప్పంతా నాది. లేకపోనే ఇక్కడికి వచ్చేముందు, వస్తున్నానని వీడికి జాబు దేనికి రాస్తాను? రాశానుపో, అందులో కృష్ణమూర్తి ఇంటి అడ్రసుకూడా ఎందుకు రాస్తాను? అందుకే అనుభవిస్తున్నాను... వీడికీ ఈ మధ్యనే పెళ్ళయిందట. రాస్కెల్, శుభలేఖఅయినా పంపించాడు కాడు!

ఇందాక సాంతం చదవలేదు. అంచేత మళ్ళీ ఓసారి జాబుమడత విప్పాను, డాబా మీద కూచుని :

"భానుమూర్తికి, శ్రీ సూర్యనారాయణిం గారు వ్రాయునది.

శిష్యా,

నెలక్రిందటనే నాకు వివాహంబైనది. కొన్ని అనివార్య కారణంబుల కతంబున, వివాహం బతిశీఘ్రంబుగా స్థిరపడిన కతంబున, నీకు శుభలేఖ పంపలేనైతి. అగ్రహింపకుము.

నీవు విజయవాడలో నీమిత్రుని గృహ

నడిచివస్తున్న శ్యామల నడుం ముందుకు వంచి దగ్గరకు లాక్కున్నాడామెను. అప్పుడామె ఆ బస్తాలోని బియ్యం తీసి చెరిగి రాళ్ళు వేరుచేసి అన్నంవండాలని ఆలోచిస్తోంది!

శ్యామల ఒక మంచిపిల్ల!
పది నయాపైసల విలువచేయును!
పదిముద్దుల ఖరీదు పదినయాపైసలు!
కాదు పది జీవితాల ఖరీదు!?

అని మానసికంగా పాడుకున్నాడు రెండు నిండుమనసులతో. ★

★ సూర్యోదయం ★

మున్ముందు బసచేసియున్నట్లు నీజాబువలన తెలిసికొని, కడుముదం బందితిని. నేను ఎల్లుండి ప్రొద్దునే ధూమశకటములో విచ్చేసెదను. స్టేషనుకడకువచ్చి స్వాగతమొసగితోడ్కొని పొమ్ము.

—సూర్యారావు."

వ్యాకరణాన్ని చీల్చి చెండాడి రాసినట్టున్నాడు. రాయకేం? తాతలు సంపాయించి యిచ్చింది ఇంతవుంది. అది తింటూ, ఇలా ఎన్నైనా రాయొచ్చు.

నేను మిత్రుడి యింట్లో హాయిగా గడపడంకూడా వీడికి ఇష్టంలేదల్లేవుంది. ఇక్కడికూడా తయారౌతున్నాడే, వీణ్ని ఏం చేస్తే పాపంవుంది?

వీడికి స్టేషనుకు వెళ్లి స్వాగతం పలికి తీసుకురావాలిట. ఉహూ వెళ్లను. ఎందుకూ, ఇక్కడకూడా ఒకటిరెండు ఘనకార్యాలు వెలిగించమని స్వాగతం చెప్పడం? "వస్తే వస్తాడు - రాకపోతే పోనీ! స్టేషన్‌లో దిగినవాడు కొంపచేరుకోలేడూ?" అనుకున్నాను.

కాని, మరుక్షణంలోనే, స్టేషనుకు వెళ్లటమే ఉత్తమ మనిపించింది. స్టేషనుకువెళ్లి, ముందుగానే అడ్వాన్సుగా నాలుగుచివాట్లు పెట్టి, ఇక్కడ బుద్ధిగా మెలగాలనిచెప్పాలి. ఇది గౌరవనీయమైన కుటుంబమనీ, వెధవవేషాలువేస్తే ఒళ్ళు చదునాతుందనీ హెచ్చరించి, నోరు మూయించి తీసుకురావాలి. లేకపోతే లాభంలేదు. అంచేత స్టేషనుకు వెళ్ళటమే మంచిది.

అలాగే డాబామీద కూర్చునివున్నాను. కృష్ణమూర్తి వచ్చాడు.

"నీకక్కణ్నించో జాబొచ్చినట్టుంది" అన్నాడు.

"అవును ఫ్రెండొకడు రాశాడు. రేప్పొద్దున ప్యాసింజరులో ఇక్కడికి అఘోరిస్తాట్ట" అన్నాను.

"అఘోరించడ మెందుకూ?.....నువ్వేదో మొహమాట పడుతున్నట్టుంది...ఓయి వెర్రివాడా! నీతాలూకు ఫ్రెండ్సుగాని, బంధువులుగాని వెయ్యిమంది వచ్చినా ఈవూళ్ళో మరో గడప తొక్కేందుకు వీల్లేదు; సరా! అలాంటివేం పెట్టుకోక" అన్నాడు కృష్ణమూర్తి.

"అందుక్కాదు బాబూ." అన్నాను.

"మరింకెందుకు?—నీ ఫ్రెండు సరైనవాడు కాడా?"

"సరైనవాడే—" అన్నాను.

కాస్సేపు నిశ్శబ్దంగా గడిచాక కృష్ణమూర్తి అడిగాడు.

"మరి ఎప్పుడు వస్తాడన్నావు?"

"రేప్పొద్దున బండికి స్టేషనుకెళ్ళి స్వాగతం చెప్పాలిట." అన్నాను.

"వెళ్లకుంటే ఎలాగోయ్? చిన్ననాటి మిత్రుడన్నావు...పైగా అతడికి ఇల్లుకూడా కొత్తయ్యె. స్టేషనుకు వెళ్ళకుంటే ఇబ్బంది పడిపోతాడు పాపం. పొద్దున్నే నేను నిద్రలేపుతాలె ఇద్దరం వెళ్లొద్దాం."

"నువ్వెందుకోయ్ మళ్ళి, నిద్రపాడు చేసుకుని" అన్నాను. కృష్ణమూర్తి కూడా వస్తే నేను సూర్యాన్ని నాలుగూదులిపెయ్యడానికి వీలుండదు.

"నిద్ర పాడుచేసుకోడ మేమిటి, పొద్దునపూటకూడా! ప్రతిదానికి ఇంత కొత్తేమిటి నీకు? ఇద్దరం కలిసే వెళదాం. పొద్దున్నే మసకచీకట్లో నువ్వు ఒంటరిగా వెళ్ళలేవు కూడాను. నీకు నిద్రమత్తెక్కువ. ఆ మత్తులో, రైలుస్టేషనుకు వెళ్ళవలసింది పోయి, రామనాథయ్యరు హోటల్లో దూరినా దూరుతావు." అన్నాడు కృష్ణమూర్తి.

ఆరోజురాత్రి పడుకోబోయేదాకా జ్ఞాపకం వచ్చినప్పుడల్లా సూర్యాన్ని మనసారా తిట్టుకుంటూనే వున్నాను. ఇక అంతకన్నా ఏంచేస్తాను గనక?

* * *

పొద్దున్నే కృష్ణమూర్తి అశ్వమేధయజ్ఞం చేసినంత పనిచేసి నన్ను నిద్రలేపాడు. అతడు గాసుతో దన్నీళ్ళు తెచ్చి నా మొహం తుడిపించి, వీధి గుమ్మం దగ్గర రిక్షాలో చేరవేశాక, కాస్త మనుషుల్లో పడ్డాను.

మేము స్టేషనుదగ్గిర దిగామో లేదో అప్పుడే ప్యాసింజరు ఓంద్ర పెట్టుకుంటూ వచ్చి స్టేషన్లో ఆగింది. కృష్ణమూర్తి గబగబా పరుగెత్తుకెళ్ళి ఫ్లాట్ ఫారం టిక్కెట్లు తెచ్చాడు. ఇద్దరం తొందరగా బండికేసి నడిచాము.

వరసగా ఒక్కో కంపార్టుమెంటు చూసుకుంటూ ఓ సెకండ్ క్లాసు దగ్గిరకి వచ్చేసరికి మావాడు కనిపించాడు. పాలం విమానాశ్రయంలో, నెహ్రూ ప్రభృతులు తనకు ఎదుర్కోలివ్వటానికి రాగా, మందహాసం చిందిస్తూ విమానందిగే ఫారిన్ లీడరులాగా రైలు దిగుతున్నాడు సూర్యం. నాకు మండుకొచ్చింది. "ఏం పోజురా, పిండాకూడు ఫోజు?" అని స్వగతం చెప్పుకున్నాను. నన్ను చూసి, అభయ మిస్తున్నట్టుగా నవ్వాడు వాడు.

నా వెనకాలే వడుస్తున్న కృష్ణమూర్తి సూర్యాన్ని చూడగానే "బావ!" అన్నాడు సంభ్రమంగా, వాడిచేతులోని బెడ్డింగు తను తీసుకుంటూ.

నేను ఆశ్చర్య పోయాను. పెద్ద తారాగణం లేని చిత్రం బాక్సాఫీస హిట్ అయినప్పుడు డైరెక్టరు కూడా అంత ఆశ్చర్యం పొందడు!

"సరి సరి! ఈయనే వన్నమాట నీ ఫ్రెండు?—చంపావ్ పో. ఈయనే మా బావ. మా కిళి నిచ్చింది ఈయనకే," అన్నాడు కృష్ణమూర్తి.

నా నోరు తెరుచుకుని అలాగే వుండిపోయింది. కళ్లు రయ్యిమని తిరిగినయ్. అలాగే చూడసాగాను.

"తినేసేటట్టుగా ఆలా నోరుతెరుచుకు చూస్తా వేంరా, రాచ్చిప్పా! పైత్యంగాని తలకెక్కలేదు కద! ఇంతకూ కదిలివస్తావా, లేక ఎవర్నైనా పిలవాలా?" అన్నాడు సూర్యం.

కృష్ణమూర్తి కూడా నవ్వుతున్నాడు. నేను యాంత్రికంగా వాళ్లనుఅనుసరించాను.

"సూర్యం ఈయింటికి అల్లుడన్నమాట! థ్యాంక్ గాడ్! ఇక వీడిమీద సి. ఐ. డి చేయ్యవలసిన అవసరం తప్పిపోయింది," అనుకున్నాను. కృష్ణమూర్తి జట్కా తెచ్చాడు. ముగ్గురం ఎక్కి కూచున్నాము.

జట్కా కదిలింది. నేను మతువదిలిపోయి తేలిగ్గా, బారెడు పొడుగున నిట్టూర్చాను.

★

పండిత డి గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
Diamond 1898 1958 Jubilee
ఆయుర్వేదాశ్రమం(ప్రైవేట్)లిమిటెడ్,
మదరాసు-17.